# శ్రీకేతకి ఆలయంలో న్యాయమూర్తి పూజలు

**ఝరాసంగం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా భక్తులచే నిత్య పూజలందుకుంటున్న మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవి సమేతంగా కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయాన్ని మం చిర్యాల జిల్లా చెన్నూరు సివిల్ కోర్టు న్యాయమూర్తి సిహెచ్ సంపత్ కుటుంబ సభ్యులతో స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న న్యాయ మూర్తి అమృతగుండంలో పాద ప్రక్షాళన చేసుకోగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.


జిల్లా న్యాయమూర్తికి పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న అర్చకులు

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## విద్యుత్ షాక్ గురైన గ్రామ పంచాయతీ హెల్పర్

**తొగుట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యం గ్రామ పంచాయతీ హెల్పర్ ప్రాణమీదికొచ్చింది. జంపర్ వేయాలని తీసుకొచ్చిన సిబ్బంది కరెంట్ నిలిపివేయడం మరిచి పోవడంతో షాక్ గురైన సంఘటన బండారుపల్లి మదిరమెట్టు సబ్‌స్టేషన్ వద్ద చోటు చేసుకుంది. బండారుపల్లికి చెందిన బుచక్క మహేందర్(40) గ్రామ ప ంచాయతీ విద్యుత్ హెల్పర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో పెద్దమాసాన్‌పల్లి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిందని గ్రామ జూనియర్ లైన్ మెన్ నర్సింలు జంపర్ వేయాలని మహేందర్‌ను తీసుకొని సబ్ స్టేషన్ వద్దగల వ్యవసాయ పొలం వద్దకు తీసుకెళ్లారు. కరెంటు సరఫరా నిలిపివేశామని తెలపడంతో మహేందర్ జంపర్ వేయడానికి స్తంభం ఎక్కారు. జంపర్ వేయడానికి ప్రయత్నిస్తుండగా విద్యుత్ సరఫరా జరగడంతో ప్రాణాప్రాయస్థితిలోన్న అతడిని చికిత్స నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అనంతరం మెరుగైన వైద్య కోసం హైదరాబా ద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ శారద ఆసుపత్రికి వెళ్లి మహేందర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎంపి ప్రభాకర్‌రెడ్డిమెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను అదేశించారు.


దొడ్డి కొమరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సీపీ

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య

**జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీకిరణ్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి/ కొమురవెల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** అనగదొక్కబడిన తెలంగాణ ప్రజల భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం తన ప్రాణాలను అర్పించి అమరుడై ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిన గొప్ప తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య అని జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీకిరణ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని వెనకబడిన తరగతుల అభివృద్ధిశాఖ అధ్వర్యంలో సోమవారం దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అమె మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య అశయ సాధన కోసం ప్రభుత్వం నిరంతం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి బీసీ అధికారి మురళి, కలెక్టరేట్ ఎవో రెహమాన్, బిసి సంఘాల నాయకులు ప్రభాకర్, మురళికృష్ణ, ఉమేష్ యాదవ్, ఎల్లం, నరేందర్, శ్రీనివాస్ యాదవ్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

**సీపీ కార్యాలయంలో..**



కొమురవెల్లి పోలీసు స్టేషన్‌లో కొమురయ్యకు నివాళులర్పిస్తున్న దృశ్య

దొడ్డి కొమరయ్య జయంతిని సీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కొమురయ్య చిత్ర పటానికి సీపీ శ్వేత పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాటంలో అమరుడైన తొలి వ్యక్తి, రైతుగా కొమరయ్య తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయడాని కొనియాడారు. తెలంగాణ యువత మహోన్నత వ్యక్తుల అడుగుజాడల్లో నడుచుకోవాలన్నారు. భూమి, భుక్తి, వెట్టి చాకరి విముక్తి కోసం అయన చేసిన పోరాటాలు మరవలేనివన్నారు. అడిషనల్ డీసీపీ అడ్మిన్ సందెపొగు మహేందర్, ట్రాఫిక్ ఏసీపీ ఫణిందర్, ఎస్బీ సీఐ రఘుపతిరెడ్డి, సిసిఆర్ బ్ సీఐ గురుస్వామి, కార్యాలయ సూపరిటెండెంట్లు జమాల్ అలీ, మమ్మద్ అజాద్, ఫయాజుద్దీన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**కొమురవెల్లిలో..**

మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో దొడ్డి కొమరయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భూమి, భుక్తి, వెట్టి చాకరి విముక్తి కోసం చేసిన పోరాటాలను కొనియడారు. కార్యక్రమంలో ఎస్ఐ చంద్రమోహన్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బస్తీ దవాఖానను తనిఖీ చేసిన కలెక్టర్

**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 3. ప్రభాతవార్త :** సిద్దిపేట పట్టణంలోని 16వ వార్డు ఇందిరమ్మ కాలనీలో గల బస్తీ దవాఖానను జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ సోమవారం అకస్మికంగా తనిఖీ చేశారు. బస్తీ దవాఖానలో ప్రజలకు అందిస్తున్న సేవలనుడాక్టర్, మెడికల్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి మంగళవారం నిర్వహించే అరోగ్య మహిళ కేంద్రంలో ప్రతి మహిళ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని మెడికల్ సిబ్బందికి సూచించారు. అన్‌లైన్ ఎంట్రీ జాగ్రత్తగా చేయాలన్నారు. అరోగ్య మహిళ రికార్డు బుక్‌లో మహిళల వివరాలను నమోదు చేయాలన్నారు. పరీక్షలు నిర్వహించిన తర్వాత అరోగ్య విషయాలు రికార్డు బుక్‌లో రాయలన్నారు. అసుపత్రికి వచ్చే ప్రతి మహిళకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. కేంద్రానికి సంబంధించిన రికార్డులను తప్పనిసరిగా మెయింటైన్ చేయాలన్నారు. పట్టణంలోని జిల్లా ప్రభుత్వ అసుపత్రిలోని అరోగ్య మహిళ కేంద్రం, జిజిహెచ్ సెంటర్‌ను కలెక్టర్ సందర్శించారు. రికార్డు బుక్‌తో వచ్చిన మహిళలను ఎలా రిసివ్ చేసుకుంటారు అన్‌లైన్‌ల ఎక్కడి పిహెచ్‌సి నుంచి మహిళ వచ్చింద వారికి ఎలాంటి సేవలు అందిస్తున్నారని కలెక్టర్ అడిగారు. పట్టణంలోని కప్పలగుంట, మచ్చ వాయుకుంట చెరువులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రెండు చెరువులకు సంబంధిత చెరువు శిఖం ప్రాంతాన్ని ఇరిగేషన్, సర్వే అధికారులు ఎఫ్‌టిఎల్ చేసి చెరువు చుట్టూ హద్దులు, ఇనుప ఫెన్సింగ్ వేయాలన్నారు. చెరువులో అక్రమంగా నిర్మాణాలు చేపడితే తొలగించాలని మున్సిపల్ అధికారులను అదేశించారు. సుందరికరణలో భాగంగా చెరువు కట్ట వెడల్పు చేసి వాకింగ్ ట్రాక్, పక్కన గ్రీనరితో చెట్లు రోడ్డు నుంచి వచ్చే మార్గంలో కమాన్ నిర్మించాలన్నారు. చెరువులను అందంగా తీర్చిదిద్దాడానికి ప్రజాప్రతినిధుల సహకారం అవసరమన్నారు. కలెక్టర్ వెంట డిఎంఅండ్‌హెచ్‌ఓ కాశీనాథ్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కౌన్సిలర్లు ఈఈ వీరప్రతాప్, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


బస్తీ దవాఖానను తనిఖీ చేస్తున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

# పంట పొలాలపై కాలుష్యకాటు

- మరోసారి కాలుష్య కోరల్లో కూచనపల్లి
- అనుమతులు లేకుండానే భారీ అక్రమ నిర్మాణాలు
- గుట్టుచప్పుడు కాకుండా కాలుష్యం వెదజల్లేందుకు యత్నం
- చోద్యం చూస్తున్న అధికారులు


కూచనపల్లిలో అక్రమంగా నిర్మితమవుతున్న పరిశ్రమ కట్టడం


గ్రామంలో నెలకొల్పిన పల్లె ప్రకృతివనం

**హుస్నాబాద్, ఏప్రిల్3, ప్రభాతవార్త :** హుస్నాబాద్ ప్రాంతాన్ని జలకళతో పచ్చనిపంటపొలాలుగా మార్చేందుకు యజ్ఞం చేస్తున్న రీతిలో లక్ష ఎకరాలకు పైగా సాగునీటిని అందించేందుకు మెట్ట ప్రాంతంలో గౌరవెళ్ళి ప్రాజెక్టును నిర్మించి కరువురక్కసిని పారదోలేందుకు ఉద్యమిస్తూ అహర్నిశలు పోరాడుతున్న హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితెల సతీష్‌కుమార్ శ్రమిస్తూ పాటుపడుతున్న తరుణంలోనే సాగుకు అనువైన ఇక్కడి భూములను కాలుష్యకాసారంగా మార్చేందుకు దగా చేస్తున్న వైనం వెలుగు చూస్తోంది. ఇక వివరాలోకి వెళితే ....ఇది హుస్నాబాద్ పట్టణాన్ని ఆనుకుని ఉండే ఓ చిన్న పల్లెటూరు వ్యవసాయిక ప్రాంతం గ్రామంలో రైతులు నివసించేందుకు ఏర్పాటు చేసుకున్న నివాసాలతో సహా భారీ నిర్మాణాలు అక్కడ ఏమీ ఉండవు. అక్కడ ఇళ్ళు నిర్మించాలనుకుని తలచినా అనుమతి తీసుకుని గమకు అవసరమైన ఇంటిని నిర్మించుకుంటారు. కానీ ఇందుకు భిన్నంగా కూచనపల్లి గ్రామంలో తన రాజకీయంతో కూడిన బరితెగింపును ప్రదర్శిస్తున్నట్లు గ్రామస్థుల నుండి ఆరోపణలు వినవస్తున్నాయి. ఏదైనా పరిశ్రమను నిర్మించాలని తలపెడితే అందుకు అనుగుణంగా అధికారులు, పంచాయితీ పాలకవర్గం నుండి తప్పనిసరిగా అనుమతులు పొందాల్సి ఉంటుంది. కానీ సదరు ఈ వ్యాపారికి ఇదేమీ పట్టకపోయినా ప్లాస్టిక్ సంబంధిత పరిశ్రమకు సంబంధించిన ఓ భారీ గోదాంలాంటి నిర్మాణాన్ని చేపట్టడం జరుగింది. ఇందుకు స్థానికంగా ఉన్న అధికారులు, సిబ్బంది వత్తాసు పలకడం చూసి గ్రామస్తులు ముక్కున వేలేసుకుంటున్నారు. ఈ నిర్మాణం అక్కడి పంట పొలాలపై వెదజలులతున్న కాలుష్య అంశం విషయంపై ఇంకా లోతుగా వెళితే సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం కూచనపల్లి గ్రామంలో సదరు వ్యాపారి ఏదైనా నిర్మాణం తలపెట్టిన పక్షంలో పొల్యూషన్, పోలీస్, అగ్నిమాపకశాఖ, తహాశీల్‌తోపాటు మరో 24శాఖల నుండి అనుమతులు పొందాల్సి ఉంటుంది. పరిశ్రమ సమీపంలో ఉన్న చుట్టపక్కల ఉన్న రైతాంగంతో పాటు నివాసితుల నుండి అభిప్రాయసేకరణ చేసి వారికి అభ్యంతరాలు లేకుండా సంతకాలను పొందాల్సి ఉంటుంది. కానీ ఈ వ్యాపారి ఈ తంతును ఎలాగు నిర్వహించకుండా భారీ నిర్మాణానికి పూను కోవడం వివాదస్పదమవుతోంది. సదరు వ్యాపారి అధికారుల నుండి ఎలాంటి అనుమతులు పొందకపోవడంతో పాటు మండల స్థాయి అధికారలకు కానీ గ్రామపంచాయితీ కార్యదర్శికి ఫిర్యాదులు ప్రజలు సమర్పించుకున్నా ఏమాత్రం ఖాతరు చేయకుండా తన ఇష్టారాజ్యంగా నిర్మాణానికి ముందకు వెళ్ళడం పరిపాటిగానే కొనసాగుతోంది.

**గతంలో క్రషర్‌తో ఇబ్బందులు పడ్డ జనం**

గతంలో కూచనపల్లి గ్రామంలో ఇదే ప్రాంతంలో క్రషర్ మిషన్ ఉండేది. ఈ క్రషర్‌మిషన్ కంపనీ మూలంగా దాదాపు మూడు దశాబ్దాల పాటు ఇక్కడి రైతాంగంతో పాటు నివాసితులు ఎన్నో ఇక్కట్లకు గురికావలసివచ్చింది. డిటోనేర్ల పేలుడు మూలంగా నివాసముండే ఇళ్ళు ధ్వంసమవ్వడమే కాకుండా రైతులకు సంబందించిన సాగుభూమిలో పంటలు ధ్వంసమయ్యే పరిస్థితి నెలకొన్న మూలంగా మూడేళ్ళ క్రితం క్రషర్‌మిషన్‌ను గ్రామస్థుల ఫిర్యాదు మేరకు జిల్లా అధికారులు జోక్యం చేసుకుని అనమతులను రద్దుచేశారు. కానీ ఇదే ప్రాంతంలో కాలుష్యంతో పాటు విధ్వంసంకు గురయ్యే ఇదే స్థలంలో తిరిగి ఎలాంటి అనుమతులు పొందకుండానే.. ఎలేకుండానే భారీ నిర్మాణానికి తెరతీయడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. దీంతో కూచనపల్లి గ్రామస్థులు అధికారుల తీరుపై భగ్గున మండిపడుతున్నారు,

**గ్రామసభలో వ్యతిరేకించినా ఆగని నిర్మాణం**

హుస్నాబాద్ మండలం కూచనపల్లి గ్రామంలో ఒక వ్యాపారి కాలుష్య కారకమైన దుర్వాసన వెదజల్లే అక్రమంగా విధంగా అక్రమంగా నిర్మాణం తలపెట్టిన విషయంపై కూచనపల్లి గ్రామకార్యదర్శికి గ్రామ సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్, వార్డుసభ్యులు ముక్తకంఠంతో నిరసిస్తూ అభ్యంతరం వ్యక్తం చేస్తూ గ్రామసభలో ఫిర్యాదు చేసి ఘోషించి తీర్మాణం సైతం చేపట్టారు. అయినా వ్యాపారి మాత్రం వెనక్కి తగ్గకుండా పనులను కొనసాగిస్తూ గ్రామప్రజలకు సవాల్ విసురుతున్నారు. ఒకవేళ ఇక్కడ ఈ నిర్మాణం పూర్తయిన క్రమంలో సమీపంలోని 200గ్రామాల నుండి పాతసామానులు, ఇతర ముడిసరుకులు తీసుకువచ్చి కూచనపల్లి పరిశ్రమలో క్రషింగ్ చేయించడం జరుగుతుంది. తీంతో ఇక ఇక్కడ దర్వాసన, దుమ్ము, ధూళి వాయు శబ్ధ కాలుష్యంతో ఇక్కడి జనావాసాల్లోని ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురయే ప్రమాదం పొంచి ఉంది. తక్షణమే రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు జోక్యం చేసి పరిశీలన జరిపి నిర్మాణ పనులను నిలిపివేయించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

**ఉన్నతాధికారులకు ఫిర్యాదు**

కూచనపల్లిలో తలపెట్టిన అక్రమ నిర్మాణం వెంటనే నిలుపుదల చేయించాలని గ్రామస్థులు ఉన్నతాధికారులకు ఫిర్యాదులపు పంపించారు. జిల్లా పంచాయితీ అధికారితో పాటు తహశీల్దార్‌కు, ఎంపిడివోకు సైతం ఫిర్యాదులు సమర్పించారు.

**ఆత్మహత్యలే శరణ్యం : గ్రామరైతు ప్రతాపరెడ్డి**

గ్రామంలోని పర్యావరణంతో పాటు ఇతర సమతుల్యతలను దెబ్బతీసే విధంగా కూచనపల్లి గ్రామంలో పరిశ్రమతో పాటు గోదాంల నిర్మాణాలు కొనసాగించిన పక్షంలో ఇక్కడ రైతాంగానికి ఇక ఆత్మహత్యలే శరణ్యమని గ్రామరైతు కేశిరెడ్డి ప్రతాపరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అక్రమ నిర్మాణాల వల్ల గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలైన పల్లెప్రకృతివనం, క్రీడామైదానం లాంటివి సైతం ధ్వంసమయ్యే ప్రమాదముందని ప్రతాపరెడ్డి అధికార యంత్రాగానికి విజ్ఞప్తి చేశారు.

# ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం


పరీక్ష కేంద్రానికి చేరుకున్న విద్యార్థులు


పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాజర్షిషా

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలో మొదటి రోజు పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్ష నిర్వహించారు. పరీక్ష సయమానికి గంట ముందుగానే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. జిల్లాలో 84 పరీక్ష కేంద్రాలలో 14183 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 14174 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 9 మంది విద్యా ర్థులు హాజరు కాలేదు. ముగ్గురు ప్రైవేటు విద్యార్థులకు గానూ ముగ్గురు హాజరు కాలేదు. ఫ్లైయింగ్ స్క్వాడ్ టీములు 29 పరీక్ష కేంద్రాలను సందర్శించారు. అలాగే అడిషనల్ డీసీపీ అడ్మిన్ సందెపొగు మహేందర్ పదో తరగతి పరీక్ష కేంద్రాలను సందర్శించారు. పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న సిబ్బందికి తగు సూచనలు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసినట్లు అయన తెలిపారు. ప్రశాంతవంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించడానికి జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ తగు చర్యలు చేపట్టిందన్నారు.

**కొల్చారంలో..**

**కొల్చారం, ఏప్రిల్3 ప్రభాతవార్త:** సోమవారం నుండి ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని, ఏ ఒక్క విద్యార్థి డిబార్ కాలేదని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. సోమవారం మండల కేంద్రమైన కొల్చారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా చీఫ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో సీసీ వెబ్ కెమెరాల ద్వారా ఎన్ని గంటలకు ప్రశ్నా పత్రాలు తెరిచి విద్యార్థులకు అందించారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులలో విద్యార్థులు పరీక్ష రాస్తున్న సరళిని నిశితంగా పరిశీలించారు. ఇన్విజిలేటర్లను ఆబ్సెంట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎవరైనా ఓఆర్ఎస్ ప్యాకెట్లు తీసుకున్నారా, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఏఎన్ఎంకు, మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెస్ తీసుకురాకుండా చూడాలని చీఫన సూపరింటెండెంట్‌కు సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో సోమవారం జరిగిన ప్రథమ భాష పరీక్షకు 10,700 మంది రెగ్యులు, 6 మంది ప్రైవేట్ విద్యార్థులకు గాను 10,674 మంది విద్యార్థులు (99.7) హాజరయ్యారని, కాగా 32 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాలేదని, అన్ని కేంద్రాల్లో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఆయన తెలిపారు. కాగా అదనపు కలెక్టర్ రమేష్ నర్సాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, డీఈవో రాధాకిషన్, ఆర్డీవో సాయిరాంలు మెదక్, నర్సాపూర్‌లలో పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు మాత్రం మెదక్, రామాయం పేట, నిజాంపేట, మాసాయిపేట, తూప్రాన్, కొల్చారం, కౌడిపల్లిలోని 17 కేంద్రాలను మొత్తంగా అధికారులు 33 పరీక్షా కేంద్రాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఎలాంటి సందేహాలున్న జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో 24 గంటలు పనిచేసే కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08452-2522కు సప్రందించాలని కలెక్టర్ రాజర్షిషా సూచించారు.

**పుల్కల్‌లో..**

**పుల్కల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఆయా పరీక్షా కేంద్రాల్లో సోమవారం 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. చౌటకూరు మండలంలో 283 మంది విద్యార్థులకు గాను 243 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయినట్లు, పుల్కల్ మండలంలో 375 మందికి గాను 373 మంది విద్యార్థులు, తెలంగాణ మాడల్ స్కూల్‌లో ఒకరు, సింగూరు గురుకుల పాఠశాలలో ఒకరు పరీక్షలకు హాజరు కాలేదని మండల విద్యాధికారి డి అంజయ్య పేర్కొన్నారు.

**పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్**

**సంగారెడ్డి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, కరుణా హైస్కూల్ పరీక్షా కేంద్రాలను కలెక్టర్ డాక్టర్ శరత్ తనిఖీ చేశారు. విద్యార్థులకు పరీక్షా కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఆయా గదులలో తిరుగుతూ, పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. విద్యార్థుల హాజరును కలెక్టర్ ఆరా తీశారు. పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వరాదని చీఫ్ సూపరింటెండెంట్‌లకు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్లను, మౌలిక సౌకర్యాలను పరిశీలించారు. అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండటంపై కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంట డిస్టిక్ సైన్స్ ఆఫీసర్ విజయ్‌కుమార్, చీఫ్ సూపర్డెంట్లు తదితరులున్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

## రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

**పార్టీ జిల్లా అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి**

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అధికారంలోకి రానున్నది కాంగ్రెస్ పార్టీనే అని, పార్టీ అధికారంలోకి రావాలంటే అందరు ఐకమత్యంగా ఉండి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం చిన్నశంకరంపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అంతకు ముందు పట్టణంలో ప్రధాన రహదారిపై కార్యకర్తలతో కలిసి ద్విచక్ర వాహన ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దివంగత ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి ఉచిత, విద్యా, రుణమాఫీ, ఇందిరమ్మ, ఆరోగ్య శ్రీ వంటి పథకాలను ప్రవేశపెట్టారని, నేడు తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ పథకాల పేర్లు మార్చి ప్రజలకు మోసం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీ హాయంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ, భారాస పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తిసుకెళ్లాలని ఆయన దిశానిర్ధేశం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రమణ, శ్రీమన్నారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ సత్యంగౌడ్, ఎంపీటీసీ ప్రసాద్‌గౌడ్, సీనియర్ నాయకులు అంజాగౌడ్, పట్టణ అధ్యక్షులు వెంకట్‌గౌడ్, యూత్ అధ్యక్షుడు ఉదయ్ పాల్గొన్నారు.

## పార్టీ పటిష్టతకు సమన్వయం అవసరం

**-ఆర్థిక మంత్రి హరీష్‌రావు**

**పుల్కల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ పటిష్టతకు కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉంటుందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సర్పంచుల ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, చౌటకూరు మండల చక్రియాల గ్రామ మాజీ సర్పంచ్, అందోలు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు అందోలు కృష్ణ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ మూడో మారు తెలంగాణలో బిఆర్ఎస్ అధికారంలోకి రావడం తధ్యమన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసుకుంటే గ్రూపులు ఉండవని, ఫలితంగా మరో మారు ప్రజా సేవ చేసే అవశాకం బిఆర్ఎస్‌కు దక్కుతుందన్నారు. గత ఎన్నికల్లో చేసిన హామీలు ఏ మేరకు నెరవేర్చారో, గ్రామాలకు మంజూరైన నిధులతో ఏ మేరకు అభివృద్ధి పనులు జరిగాయో అన్న విషయాలపై నాయకులు, కార్యకర్తలు, ప్రజప్రతినిధుల ద్వార తెలుసుకున్నారు. కొత్త వారు పార్టీలో చేరినా పాత వారికి గుర్తింపు ఉంటుందన్నారు. ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్‌లో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నారన్నారు. గత ఎన్నికల్లో స్థానికుడైన తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించడంతో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నానన్నారు. రానున్న శాసన సభ ఎన్నికల్లో చంటి క్రాంతి కిరణ్‌ను మరో మారు శాసన సభ మెట్లు ఎక్కేలా కృషి చేస్తామని నాయకులు ప్రకటించారు. కారెక్కిన కాంగ్రెస్ నాయకులకు మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌లు పార్టీ ఖండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బిఆర్ఎస్ చౌటకూరు మండల అధ్యక్షులు చౌకంపల్లి శివకుమార్, చక్రి యాల గ్రామ కమిటి అధ్యక్షులు తెంగె అనంత్, మల్లేశం, కొత్త గొల్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి : కలెక్టర్


కంటి పరీక్షలకు వచ్చిన ప్రజలతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్

**మర్కుక్, ఏప్రిల్ 3 (ప్రభాతవార్త):** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ సూచించారు. సోమవారం మండలకేంద్రమైన మర్కుక్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఏ విధమైన వైద్య సేవలు అందిస్తున్నారనే విషయాలను, ఆరోగ్య మహిళా కేంద్రం పనితీరును మెడికల్ ఆఫీసర్, వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో తప్పనిసరిగా అన్ని రకాల వైద్యానికి సంబంధించిన మందులు, పరీక్ష కిట్ లను అందుబాటులో పెట్టుకోవాలని తెలిపారు. కరోనా పరీక్షలు కూడా జరిపి కరోనా కిట్లు అందించాలన్నారు. ఆరోగ్య మహిళా కేంద్రం ద్వారా ప్రతి మంగళవారం మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి మందులు అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన ఆరోగ్య మహిళ కార్యక్రమం గురించి గ్రామపంచాయతీల్లో పోస్టర్లు అతికించడంతో పాటు ఏపిఎంలు, మహిళా సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించి గ్రామాల్లోని మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. గత మూడు వారాలకు గానూ ఆరోగ్య మహిళ కేంద్రం ద్వారా మర్కుక్ పిహెచ్‌సిలో 236 మంది మహిళలకు సేవలు అందించడం పట్ల కలెక్టర్ సిబ్బందిని అభినందించారు. ఆసుపత్రికి వచ్చిన ప్రతి మహిళకు ఆరోగ్య మహిళ రికార్డు బుక్కును అందించి అందులో మహిళల పూర్తి వివరాలతో పాటు ఆరోగ్య విషయాలను పొందుపర్చాలని, అవసరమైన వారిని మెరుగైన వైద్యం కోసం దగ్గరలోని ప్రభుత్వాసుపత్రికి పంపించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్క విషయాన్ని ఆన్‌లైన్‌లో జాగ్రత్తగా పొందుపర్చాలన్నారు. రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి ప్రతి మహిళ రోగికి నాణ్యమైన వైద్యం అందించినప్పుడే ఆరోగ్య మహిళ కేంద్రానికి మంచి గుర్తింపు లభిస్తుందని సిబ్బందికి సూచించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. ఆసుపత్రిలో సదుపాయాల పట్ల వారిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య మహిళా కేంద్రం మందులను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఆసుపత్రి ప్రాంతంలో యోగా సెంటర్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని, ఆరోగ్య మహిళా కేంద్రంలో ప్రతి మహిళకు ఈ సేవలు తెలిసేలా చర్యలు చేపట్టాలని సర్పంచ్ భాస్కర్‌కు తెలిపారు. అనంతరం గ్రామంలోని మహిళా సమైక్య భవనంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించారు. ప్రతి రోజూ సుమారుగా 120 నుండి 150 మందికి పరీక్షలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. శిబిరంలోని వైద్య బృందం ప్రతి ఒక్కరిని జాగ్రత్తగా పరీక్షలు చేసి అద్దాలను అందించాలన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి**

మర్కుక్ మండలకేంద్రంలో నిర్మాణమవుతున్న సమీకృత కార్యాలయాల భవనం (ఐఓసి) పనులను, గ్రామపంచాయతీ భవనాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఐఓసి భవనాన్ని నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని ఏజెన్సీ నిర్వాహకులకు తెలిపారు. మ్యాప్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఐఓసిలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అందరికీ సరిపడే విధంగా గదులు నిర్మించాలన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట డిఎంహెచ్‌ఓ డాక్టర్ కాశినాథ్, గడా ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి, ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ భాస్కర్, ఎంపిటిసి చైతన్యశంకర్‌రెడ్డి, ఎంపిడిఓ ప్రవీణ్, ఎంపిఓ రాజలింగం, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మెరుగు శ్రీనివాస్ ఉన్నారు.



ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

# ముప్పారంలో తాగునీటి కొరత

**ఖాళీ బిందెలతో పంచాయతి కార్యాలయం ఎదుట మహిళల నిరసన**

**అల్లాదుర్గం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ముప్పారం గ్రామస్థులకు తాగునీరు అందడం లేదంటూ పంచాయతీ కార్యాలయం ఎదుట సోమవారం మహిళలు, గ్రామస్థులు ఖాళీబిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఎస్సీకాలనీలో 15 రోజులుగా జెట్పంప్ చెడిపోయిందని పంచాయతీ పాలకవర్గానికి తెలియజేసినా పట్టించుకోవడం లేదంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక మిషన్ భగీరథ పైప్లైన్ కనెక్షన్ వద్ద వాచర్లను తొలగిస్తున్నారని అన్నారు. అదీ అరకొరగానే అందుతున్నాయి. అటు బోరు నీళ్ల ఇటు భగీరథ నీరు అందకా గ్రామస్థులకు చెరువు నీళ్లే దిక్కంటూ అధికారులు, ప్రజాప్రతినిధులపై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నీళ్లలేక కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఇంటికి నీళ్ల అందిస్తున్నామని ప్రకటనలు గుప్పిస్తున్నారే తప్ప గ్రామస్థాయిలో ఆచరణ కరువైంది. ఇప్పటికైనా ముప్పారం గ్రామంలోని ఎస్సీకాలనీలో చెడిపోయిన మంచినీటి బోరును బాగుచేసి తాగునీటిని అందించాలని వారు కోరుతున్నారు. అలాగే మిషన్ భగీరథ్ పైప్లైన్ ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు సరఫరా అయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఐకెపి వివోఏల నిరవధిక సమ్మె



శివ్వంపేటలో ధర్నా చేస్తున్న ఐకేపీ వీవోఏలు

**శివ్వంపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** మండలంలో పనిచేస్తున్న ఐకేపీ వీవోఏలు శివ్వంపేటలోని బస్టాండ్ వద్ద సోమవారం నిరవధిక దీక్ష ప్రారంభించారు. దీక్షలో పాల్గొన్న వీవోఏలు పెద్దఎత్తున నినాదాలు చేస్తూ తమ డిమాండ్లను ప్రభుత్వాలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. గ్రామస్థాయిలో అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్నామని వారు అంటున్నారు. సమస్యలను పరిష్కరించాలని చాలాసార్లు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లిన విషయాన్ని వారు గుర్తు చేశారు. వీవోఏలకు సెర్ప్ నుండి కేవలం 3,900 గౌరవ వేతనం చెల్లిస్తున్నారని వారన్నారు. ఉద్యోగభద్రత కల్పిస్తూ అర్హులైన వీవోఏలను సీసీలుగా ప్రమోషన్ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. 10 లక్షల ఆరోగ్య భీమా కల్పించాలని కోరారు. వేతనం రూ. 18,000 పెంచాలని వారు కోరుతున్నారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు ఆందోళన చేస్తామని వారు స్పష్టం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సంతోషిని, కార్యదర్శి సత్యం, కోశాధికారి సుగుణ, సంధ్య, నసీరినా, శంకర్, శ్రీను, సజాత, ఆయా గ్రామాల వీవోఏలు కూడా పాల్గొన్నారు.

## టిఎస్ఆర్జెసి సెట్ దరఖాస్తులకు గడువు పొడిగింపు

**మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** తెలంగాణ గురుకుల జూనియర్ కళాశాలల్లో(టీఎస్ఆర్జేసీ) ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నిర్వహించే ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల గడువు పొడిగిస్తున్నట్లు టీఎస్ఆర్జేసీ మెద్ జిల్లా కోఆర్డినేటర్ స్వరూపరాణి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 15వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని ఆమె కోరారు. అర్హత గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## శ్రీరేణుక ఎల్లమ ఆలయ ప్రథమ వార్షికోత్సవం

**పాల్గొన్న మదన్రెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి**



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మదన్రెడ్డి

**కొల్చారం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** మండలపరిధిలోని ఎనగండ్ల గ్రామంలో సోమవారం శ్రీరేణుక ఎల్లమ్మ ప్రథమ వార్షికోత్సవంలో నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్రెడ్డి, రాష్ట్ర మహిళాకమిషన్ చైర్పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలో శ్రీరేణుక ఎల్లమ్మ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మంజులకాశీనాథ్, జెడ్పీటీసీ మేఘమాల సంతోష్కుమార్, సర్పంచి వీరారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరం ప్రారంభం

**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతి ష్టాత్మకంగా కంటివెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని మున్సిపల్ చైర్మన్ కడ వెర్గు మంజులరాజనర్సు అన్నారు. 42వ వార్డులో రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని కౌన్సిలర్ కాటం శోభ రఘురామ్తో కలిసి సోమవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ కంటి పరీక్షల అనంతరం అవసరం ఉంటే ఉచితంగా అద్దాలు అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తుందన్నారు. కార్యక్రమంలో అర్పీలు కృష్ణవేణి, సుజాత, అంగన్ వాడీలు పుష్ప, కళ్యాణి, అశ కార్యకర్త అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## బూరుగు సురేష్పై చర్యలు తీసుకోవాలి

**కొమురవెల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** కొమురవెల్లి దేవాలయంలో అభివృద్ధి పనులు చేయిస్తున్న కాంట్రాక్టర్కు అక్రమ వసూళ్ల కోసం ఫోన్ చేసి దొరికిన బిజెపి ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్పై చర్యలు తీసుకోవాలని దేవాలయ పాలకమండలి చైర్మన్ గీస బిక్షపతి అన్నారు. సోమవారం స్థానిక నర్సింగరావు గెస్ట్హౌస్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. కొమురవెల్లి దేవాలయానికి వచ్చే భక్తుల వసతి కొరకు సుమారు 5 కోట్ల నిధులతో పాటు దాతల సహకారంతో దాసరం గుట్టపైన కాటేజీలు నిర్మిస్తున్న విషయం తెలిసిందేనని తెలిపారు. సంబంధిత కాంట్రాక్టర్ రఘువీరరెడ్డికి ఫోన్ చేసి రూ. 50 వేలు డిమాండ్ చేయగా కాల్ రికార్డును విలేకరుల సమావేశంలో బట్ట బయలు చేశారు. ఈ విషయంలో పోలీసు స్టేషన్లో బూరుగు నరేష్పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఎస్ఐ చంద్రమోహన్కు వివరించినట్లు తెలిపారు. సమావేశంలో ఎంపిపి తలారి కీర్తనకిషన్, జడ్పీటిసి సిద్దప్ప, ధర్మకర్త రఘువీరారెడ్డి, సర్పంచ్లు స్వామిగౌడ్, సద్ది కృష్ణరెడ్డి, బిఆర్ఎస్ నాయ కులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిక్షపతి తదితరులు

# అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే అవార్డులు

**మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిపి పాండుగౌడ్, జెడ్పిటిసి మంగమ్మరాంచంద్రం**

**మర్కుక్, ఏప్రిల్ 3 (ప్రభాతవార్త):** ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతోనే మండలానికి రాష్ట్ర, జిల్లా ఉత్తమ గ్రామపంచాయతీల అవార్డులు వచ్చాయని ఎంపిపి పాండుగౌడ్, జెడ్పిటిసి మంగమ్మరాంచంద్రం అన్నారు. సోమవారం మర్కుక్ ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనంలో ఎంపిపి పాండుగౌడ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వివిధ శాఖల అధికారులు సభలో వారి నివేదికలను చదివి వినిపించారు. అనంతరం మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన అభివృద్ధి, సమస్యలపై చర్చించారు. వర్ధరాజ్పూర్ సర్పంచ్ ప్రవీణ్ మాట్లాడుతూ తమ గ్రామంలోని పలు సమస్యలపై గతంలో సభ దృష్టికి తీసుకువచ్చినా పరిష్కారం కావడం లేదని, అర్హులైన వారికి పెన్షన్లు రాక ఇబ్బందులు ఎదుర్కుంటున్నట్లు తెలిపారు. అలాగే గ్రామం నుండి పైచదువుల కోసం గజ్వేల్కు వెళ్తున్న విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక ఎర్రవల్లి నుండి కాలినడకన గ్రామానికి వస్తున్నారని, వారి కోసం బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. భూసమస్యలు, చెరువుకుంటల పొబంది కోసం సర్వేయర్ లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని ఎంపిటిసి చైతన్య శంకర్రెడ్డి సభదృష్టికి తీసుకువచ్చారు. సిఎం రిలీఫ్ఫండ్, రైతుబీమాలాంటి చెక్కుల పంపిణీకి సమాచారం లేకుండానే లబ్ధిదారులకు అందిస్తున్నారని ఆమె అసహనం వ్యక్తం చేశారు. అనంతరం ఎంపిపి పాండుగౌడ్ మాట్లాడుతూ అందరూ సమన్వయంతోనే మండలానికి మంచి గుర్తింపుతో పాటు రాష్ట్రస్థాయి అవార్డులు వచ్చాయని సంతోషం వ్యక్తం చేశారు. ఎర్రవల్లి, నర్సన్నపేట, కర్కపట్ల, గణేష్పల్లి గ్రామాల్లో ఉపాధిహామీ ద్వారా చేసిన రూ.40 లక్షల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కాలేదని, ఈ విషయంపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి నిధులు వచ్చేలా కృషి చేస్తామని ఆ గ్రామ సర్పంచ్లకు హామీ ఇచ్చారు. రాష్ట్రస్థాయిలో మండలాన్ని ఆదర్శంగా నిలిపేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వైస్ ఎంపిపి బాల్రెడ్డి,ఎంపిడిఓ ప్రవీణ్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్,సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు ప్రవీణ్,ఎంపిటిసిలు చైతన్య శంకర్రెడ్డి, ధనలక్ష్మికృష్ణ, బాల్నర్సమ్మ, మండల కో-ఆప్షన్ సభ్యురాలు సాహెర నరేష్, సర్పంచ్లు మాధవి రాజిరెడ్డి, మంజులశ్రీరాములు, గాయత్రి బాల్నర్సయ్య, మంజులనర్సింలు, ఎంపిఒ లింగం, ఏఓ నాగేందర్రెడ్డి, ఆర్ఐలు హరీష్, నర్సింలు, మిషన్ భగీరథ ఏఈ తిరుమల్రెడ్డి, ఇరిగేషన్ ఏఈ అభిలాష్, ఐకెపి ఏపిఎం ఆనంద్, ఉద్యానవనశాఖ అధికారిణి సౌమ్య, ఫారెస్ట్ ఆఫీసర్ జ్యోతి, ఈజిఎస్ ఈసి రాజు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిపి పాండుగౌడ్



నిరాహార దీక్షచేస్తున్న జేఏసీ నాయకులు

## 8వ రోజుకు చేరిన రెవెన్యూ డివిజన్ నిరాహార దీక్షలు

**రామాయంపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** రామాయంపేటను రెవెన్యూ డివిజన్గా ప్రకటించాలనే డిమాండ్తో అఖిలపక్షం నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 8వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ రామాయంపేట పట్టణమును రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటుచేయాలని అన్నారు. రామాయంపేట గత కొంత కాలంగా అన్ని విధాలుగా వెనకంజ వేసిందని, తిరిగి మరల గత వైభవాన్ని చేరుకోవాలన్నా, అభివృద్ధి చెందాలన్నా రెవెన్యూ డివిజన్ ఏర్పడడమే ఏకైక మార్గమని అన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు రామాయంపేటకు వస్తున్న స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి హరీష్రావులు ఇక్కడే రామాయంపేటను రెవెన్యూ డివిజన్గా ఏర్పాటుచేసే తేదీని ప్రకటించాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ సాధన సమితి నాయకులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా పండగలు జరుపుకోవాలి : ఎస్ఐ

**నిజాంపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని పోలీస్స్టేషన్ ఆవరణలో సోమవారం ఎస్ఐ శ్రీనివాస్రెడ్డి పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెలలో జరిగే హనుమాన్ జయంతి, రంజాన్ పండుగలను హిందూ, ముస్లింలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఏమైనార్యాలీలు, నిర్వహించాలని అనుకుంటే ముందస్తు అనుమతి తీసుకోవాలని ఇరు మత పెద్దలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రతాప్, లక్ష్మి, ఉపసర్పంచ్ బాబు, మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్, లక్ష్మీనర్సింలు, మావురం రాజు, మహంకాళీ, చేర్యాల చంద్రశేఖర్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుడిపై కక్షసాధింపులు మానుకోవాలి

**కొల్చారం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** గ్రామ పంచాయితీ కార్మికుని పట్ల గ్రామ సర్పంచి, కార్యదర్శి కక్ష సాధింపు చ్యలు మానుకోవాలని, పనిలో నుండి తొలగించిన కార్మికుడిని తిరిగి పనిలో పెట్టుకోవాలని, లేకపోతే మండలంలో ఉన్న గ్రామ పంచాయితీ కార్మికులందరూ అంసాన్పల్లి గ్రామ పంచాయతీని ముట్టడిస్తారని సీఐటీయూ జిల్లా కోశాధికారి కె. నర్సమ్మ హెచ్చరించారు. మండల పరిధిలోని అంసాన్పల్లిలో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న గ్రామ పంచాయితీ కార్మికులు కర్రి అర్జయ్యను గ్రామ సర్పంచి మన్నె శ్రీనివాస్, సెక్రటరీ శ్రీదేవిలు అకారణంగా తొలగించడం సరైంది కాదని మండిపడ్డారు. పని చేయించుకున్నప్పుడు వేతనాలు చెల్లించాల్సిన బాధ్యత గ్రామ పంచాయితీ ఉంటుందన్నారు. గ్రామంలో గ్రామ పంచాయితీ విధులు నిర్వహించకుండా సర్పంచి కాంట్రాక్ట్ పనులు చేయించుకోవాలని చూస్తే, కార్మికుడు చేయనని చెబితే పనిలో నుండి తొలగించాలని నిర్ణయించడం దుర్మార్గపు చర్యగా ఆమె అన్నారు. ఊరిలో అందరూ ఉన్నప్పుడు కాకుండా మధ్యాహ్నం సమయంలో తక్కువ మందితో సమావేశం ఏర్పాటు చేసి తొలగిస్తున్నట్లు నిర్ణయిస్తే ఎవరూ ఊరుకోరని అన్నారు. వెంటనే తొమ్మిది నెలల జీతాలు చెల్లించాలని, తొలగించిన కార్మికులు అర్జయ్యను పనిలో పెట్టుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తరువాత జరిగే వాటికి గ్రామ సర్పంచి, సెక్రటరీలు బాధ్యత వహించాలని ఆమె హెచ్చరించారు.

## స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించాలి

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** మండల పరిధిలో ఉన్న పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బిజెపి మండల అధ్యక్షుడు పోగుల రాజు అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని మండల అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ మహేందర్గౌడ్కు వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానికులకు ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతో కుటుంబాలను వదిలి ఇతర ప్రాంతాలకు వలసవెళ్లి పనులు చేసుకుంటున్నారని, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా అధికారులు చొరవ తిసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భాజాపా కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, నాయకులు సురేష్ గౌడ్, మూర్తి శంకర్, సయ్యద్,మంజూల, శంకర్, స్వామి, భూపాల్, శ్రీనివాస్, నిద్రబోయిన స్వామి, సాయి,పోచయ్య, కిషోర్, నాగరాజు తదితరులున్నారు.



చిన్నశంకరంపేటలో తహసీల్దార్ మహేందర్గౌడ్కు వినతి పత్రం అందిస్తున్న భాజాపా నాయకులు

## చిరు ధాన్యాలు తీసుకుంటే ఆరోగ్యానికి మేలు

**తొగుట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** చిరు ధాన్యాలు తీసుకుంటే ఆరోగ్యానికి మేలు చేస్తాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ అముతులు అన్నారు. మండల పరిధిలోని బండారుపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షంలో భాగంగా చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో ప్రతి ఒక్కరూ మంచి అహారానికి దూరం అవుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ పౌష్టి కాహారం తీసుకుంటనే ఆరోగ్యంగా జీవిస్తారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోషణ లోపం ఎక్కడ కనిపించ కూడదనే నినాదంతో ప్రతిజ్ఞచేశారు. కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్స్ కె.రాణమ్మ, ఈ.రేణుక, డి.మరియరాణి, అయాలు వరవ్వ, విజయ, రజియా, గర్భిణీలు, బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలకు చిరుధాన్యాలపై అవగాహన

**కొల్చారం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** మార్చి 20వ తేదీ నుండి ఏప్రిల్ 3వ తేదీ వరకు ఐసీడీఎస్ ప్రాజెక్ట్, మెదక్ కొల్చారం మండలం పోషన్ పక్వాడ్ కార్యక్రమం గ్రామ సర్పంచి మంజుల సత్యనారాయణగౌడ్, గ్రామ కార్యదర్శి సౌజన్య, అంగన్వాడీ టీచర్ మంజుల, ఆశావర్కర్ లలితల ఆధ్వర్యంలో సోమవారం గ్రామ పరిధిలోని గర్భిణీలు, బాలింతలు ఏడు నెలల నుండి ఆరు సంవత్సరాల పిల్లల తల్లులు, కిశోర బాలికలను అంగన్వాడీ కేంద్రంలో సమాశపరిచి పోషన్ అభియాన్లో భాగంగా చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరుధాన్యాల్లో ఉండే ఫైబర్ ద్వారా శరీరం పొందిన అధిక క్యాలరీలను ఖర్చయ్యేలా చేస్తుందని. దీనివల్ల అధిక బరువు సమస్య దరి చేరదన్నారు. చిరుధాన్యాలను రోజు ఆహారంలో చేర్చుకుంటే గుండె సమస్యలు రావాన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు



కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**కొల్చారం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సంగాయిపేట గ్రామంలో సోమవారం దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి, మెదక్ జిల్లా కుర్మ సంఘం విద్యార్థి ట్రస్టు బోర్డు ప్రధాన కార్యదర్శి విఠల్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య కొమురయ్య త్యాగాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం మండల అధ్యక్షులు కురుమ మాణయ్య, మెదక్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి జీఎల్. కుమార్, కురుమ సంఘం యూత్ ప్రెసిడెంట్ బైకరి శ్రీకాంత్, సాతెల్లి లక్ష్మయ్య కురుమ, కండల మురళి కురుమ, కుర్మ కులస్తులు పాల్గొన్నారు.

**వెల్దుర్తిలో...**

**వెల్దుర్తి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** వెల్దుర్తి గ్రామ పంచాయితీ పరిధిలోని శేరిలా గ్రామంలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శేరిలా గ్రామంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య విగ్రహానికి మాజీ జెడ్పీటీసీ ఆముద ఆంజనేయులు, గ్రామ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యయులు వెంకటేశంలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రభుత్వం దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో గొల్ల కుర్మ, యాదవ సంఘం సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## 'పది' ప్రశాంతం

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** పదవతరగతి పరీక్షలు మొదటి రోజు సోమవారం ప్రశాంతంగా సాగాయి. మిర్జాపల్లిలోని జడ్పీ ఉన్నత పాఠశాల, చిన్నశంకరంపేటలోని జడ్పీ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మూడు సెంటర్లను ఏర్పాట్లు చేశారు. మొత్తం 450 విద్యార్థులకు గాను ఒక విద్యార్థి గైర్హాజరైనట్లు మండల విద్యాధికారి యాదగిరి తెలిపారు. మదూరు పాఠశాల పదవతరగతి విద్యార్థులు 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న మిర్జాపల్లిలోని పరీక్ష కేంద్రానికి వెళ్లక తప్పడంలేదు. పరీక్షలకు వెళ్లెందుకు కనీసం బస్సుసౌకర్యం కల్పించాలని విద్యార్థులు కోరుతున్నారు. వేకువ జామున లేచి వెళ్లాల్సి వస్తుందని, అధికారులు పరీక్షలు అయ్యే వరకైన బస్సును నడిపించాలని విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులు కోరుతున్నారు.

**అల్లాదుర్గం మండలంలో...**

**అల్లాదుర్గం, ఏప్రిల్3 ప్రభాతవార్త:** మండలంలో మొదటిరోజు సోమవారం పదవతరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.మండలంలో రెండు పరీక్షా కేంద్రాలు ఒకటి గడిపెద్దాపూర్, మరొకటి అల్లాదుర్గంలో ఏర్పాటు చేశారు. అల్లాదుర్గంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 157 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. గడిపెద్దాపూర్ పరీక్షా కేంద్రంలో 82 మంది విద్యార్థులకుగాను 81 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఒకరు గైర్హాజరయ్యారు. అల్లాదుర్గం మండలంలోని రెండు పరీక్షా కేంద్రాల్లో మొత్తం 239 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ విధించి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం

**శివ్వంపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన గంగాల నాగమణి కూతురు అనారోగ్యంతో బాధపడుతోంది. విషయం తెలుసుకున్న జడ్పీటీసీ మహేష్గుప్త సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాధితురాలి తల్లి నాగమణికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి శ్రీనివాస్గౌడ్, ఉప స్వర్పంచి ఆర్. పద్మావెంకటేష్, వంజరి కొండల్, పోచగౌడ్, పంబాల సంతోష్, ఇసుగారి శ్రీనివాస్, కె. లక్ష్మీనారాయణ, జ్యోతి సింహం, యువ నాయకులు ముద్దగల్ల రాజు, షేక్ అలీ, ఖదీర్, రాజు, దావూద్, పత్రాల త్రినేష్గౌడ్ ఉన్నారు.

## కొల్చారంలో నేడు వికలాంగులకు బస్పాస్లను జారీ చేసే శిబిరం

**కొల్చారం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం మెదక్ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో వికలాంగులకు బస్ పాస్లను జారీ చేసే శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆర్టీసీ కండక్టర్ జూలకంటి సంగమేశ్వర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వికలాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆధార్ కార్డు, వికలాంగుల ధృవపత్రాలు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, కార్డ్ ధర 50 రూపాయులు తీసుకునికి శిబిరానికి రావాలని సూచించారు.

## బాధిత కుటుంబీకులకు పరామర్శ

**బెజ్జంకి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గుండారం గ్రామానికి చెందిన విశ్రాంత ఉద్యోగి గాజర్ల బాలయ్య ఇటీవల మృతి చెందగా సోమవారం రాష్ట్ర ఆహార భద్రత కమీషన్ సభ్యులు వోరుగంటి అనంద్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వోరుగంటి యువసేన నాయకులు వివిధ కుల సంఘాలు, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మృతి చెందిన గాజర్ల బాలయ్య కుటుంబీకు లను పరామర్శించారు. అయనవెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్రెడ్డి, నాయకులు లక్ష్మణ్, రాజు, దేవయ్య, దీటి రాజు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

**శివ్వంపేట, మార్చి 3 ప్రభాతవార్త:** మండలంలో పదవ తరగతి పరీక్షలు సోమవారం నుండి ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయి. మండలంలోని జెడ్పీహెచ్ఎస్ శివ్వంపేట, జెడ్పీహెచ్ఎస్ గోమారం, జెడ్పీహెచ్ఎస్ చంది, జెడ్పీహెచ్ఎస్ దొంతి గ్రామాల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు 520 మంది పరీక్షలకు హాజరు కావాల్సిన ఉండగా మొదటి రోజు 518 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇద్దరు ఇద్దరు విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరైనట్లు మండల విద్యాధికారి కె. బుచ్చానాయక్ సోమవారం మీడియాకు తెలిపారు. నాలుగు సూపరింటెండెట్లు, నలుగురు డిపార్ట్మెంట్ అధికారులు, 32 మంది ఇన్విజిలేటర్లు పరీక్షల విధుల నిర్వహణలో పాల్గొంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరీక్షా కేంద్రాలలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగింది. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద శివ్వంపేట ఎస్ఐ రవికాంత్రావు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహిస్తున్నారు.

**వెల్దుర్తి మండలంలో...**

**వెల్దుర్తి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. సోమవారం ప్రథమ భాష పరీక్షలో భాగంగా జెడ్పీహెచ్ఎస్ కుకునూర్ పాఠశాలలో 136 మంది విద్యార్థులకు గాను, 136 మంది విద్యార్థులు హాజరయ్యారు. జెడ్పీహెచ్ఎస్ వెల్దుర్తిలో 250 మంది విద్యార్థులకు గాను, 249 మంది హాజరయ్యారు. జెడ్పీహెచ్ఎస్ మాసాయిపేటలో 108 విద్యార్థులకుగాను, 108 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం ఉమ్మడి మండల వ్యాప్తంగా 494 మంది విద్యార్థులకు 493 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, ఒకరు మాత్రమే గైర్హాజరయ్యారు. ఈ మేరకు వివరాలను ఎమ్మార్సీ నవీన్ తెలిపారు.

**వందకు వంద శాతం హాజరు...**

**నిజాంపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** నిజాంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు మొదటిరోజు తెలుగు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 9 గంటల లోపే విద్యార్థులు వారి తల్లిదండ్రులతో పరీక్ష కేంద్రం వద్దకు చేరుకొని హాల్ టికెట్, పరీక్ష హాల్ సెంటర్ను సరి చూసుకున్నారు. మొదటిరోజు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు జరిగినట్లు పరీక్షల డిపార్ట్మెంట్ ఆఫీసర్ రషీద్, సిఎస్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద ఇద్దరు వైద్యులు, 10 మంది ఇన్విజిలేటర్లు, ఒకరు సీఎస్గా బాధ్యతలు నిర్వహిస్తున్నామన్నారు. పదో తరగతి పరీక్షలకు మండలంలోని ఏడు జిల్లా పరిషత్ స్కూల్ల నుండి 170 మంది విద్యార్థిని, విద్యార్థులు ఉండగా, మొత్తం 170 మంది హాజరయ్యారని తెలిపారు. పరీక్ష కేంద్ర వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తహశీల్దార్ ఆదేశానుసారం 144 సెక్షన్ పోలీస్ భద్రత కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్రెడ్డి, ఇన్విజిలేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

**తొగుట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో తుక్కాపూర్ గ్రామస్తులు ఉల్లేంగల సాయికుమార్, చెరుకు లక్ష్మారెడ్డి, లింగాల కృష్ణ, సీతారామాంజనేయ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఎస్ఐ కరుణాకర్రెడ్డి, తహశీల్దార్ జహీర్లు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సేవ భావం కలిగి ఉండాలన్నారు. చలివేంద్రాలు బాటసారుల దాహార్తిని తీర్చడానికి ఎంతోఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో నాయకులు బిక్కునూరు శ్రీశైలం, చిప్ప నరసింహులు, లింగాల వెంకట్, కొల కనకయ్య, బ్రరెకంల స్వామి, మహేష్, పర్శరాములు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కంతారెడ్డి

**నిజాంపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలో వార రోజుల కింద మృతిచెందిన కాంగ్రెస్ కార్యకర్త చౌడ యాదగిరి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంతారెడ్డి తిరుపతిరెడ్డి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి వారి పిల్లల భవిష్యత్తు చదువుల కోసం భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు లింగం గౌడ్, నసీరుద్దీన్, మధుసూదన్రెడ్డి, పంజా మహేందర్ పాల్గొన్నారు.

## కంటివెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్

**రామాయంపేట మున్సిపాలిటీ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రామాయంపేట మండలం కిషన్తాండా గ్రామ కేతావత్ సుభాష్ రాథోడ్ అన్నారు. సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో మందికి పైసా ఖర్చు లేకుండా ఉచితంగా కంటి అద్దాలు అందజేయడంతో పాటు అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు కూడా ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణి, కంటి వైద్యులు డాక్టర్ నరసింహులు, సూపర్వైజర్ సునంద, ఏఎన్ఎం అనిత, పంచాయతీ కార్యదర్శి భాస్కర్రెడ్డి, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సుకు తప్పిన ప్రమాదం

**సురక్షితంగా బయటపడిన విద్యార్థులు**

**కోహెడ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తంగళ్లపల్లి నుంచి విద్యార్థులను పాఠశాల నుంచి ఇంటికి తీసుకెళ్తున్న ఓ ప్రైవేటు స్కూల్ బస్ అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. పక్కనే ఉన్న వ్యవసాయ బావిలోకి దూసుకెళ్లకుండా చెట్టుకొమ్ములు తాకి బస్సు అగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాద సమయంలో బస్సులో 40 మంది విద్యార్థులు ఉన్నారు. అటువైపుగా వెళ్తున్న వాహనాదారులు వెంటనే విద్యార్థులను బస్సులోనుంచి సురక్షితంగా బయటకు తీశారు. విద్యార్థులు సురక్షితంగా బయటపడడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సామర్థ్యానికి మించి విద్యార్థులు బస్సులో తరలించడం డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. గతంలోనూ ఇదే డ్రైవర్ పాఠశాల బస్సును నడుపుతున్న సమయంలో ప్రమాదం జరిగింది. అసమయంలో కూడా అదృష్టవశాత్తు విద్యార్థులు సురక్షితంగా బయటపడ్డారు. అజాగ్రత్తగా బస్సు నడపుతున్న డ్రైవర్తో పాటు పాఠశాల యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



అదుపు తప్పిన స్కూల్ బస్సు

# మహిళల ఆరోగ్యంపై దృష్టిసారించిన ప్రభుత్వం

**జడ్పీ చైర్పర్సన్ వేలేటీ రోజాశర్మ**

**చిన్నకోడూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** మహిళలు పోషక విలువలుగల ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పోషన్ పక్వాడ కార్యక్రమంపై గర్భిణీలు,బాలింతలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు తాగించాలన్నారు. రాష్ట్రప్రభుత్వం మహిళ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిసారించినట్లు అమె తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు గర్భిణీలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిరు ధాన్యాలతో ఆరోగ్యానికి ఎంతో మేలన్నారు. ప్రభుత్వం గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తుందన్నారు. 45 ఏళ్ల వచ్చే వరకు స్త్రీలు, పురుషులకు బీపీ షుగర్, థైరాయిడ్ వ్యాధులతో బాధపడుతున్నారని తెలిపారు. ఎంపిపి కూర మాణిక్యరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యాధుల రాకుండా వాకింగ్, యోగ చేయాలన్నారు. తల్లి పాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమైనవి అన్నారు. తల్లి పాల వారోత్సవలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించి చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కాముని ఉమేష్చంద్ర, సొసైటీ చైర్మన్ సదానందంగౌడ్, ఎంపిపి వైస్ప్రెసిడెంట్ కీసర పాపయ్య, అయా గ్రామాల సర్పంచ్లు కాల్వ ఎల్లయ్య, పద్మస్వామి యాదవ్, స్వరూపఎల్లయ్యగౌడ్, జేరిపో తుల శ్రీనివాస్, ఐసిడిఎస్ అధికారులు, ఎంపిడిఓ శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రోజాశర్మ



బసవ జయంతి ఉత్సవాలకు నిధులు కేటాయించాలని మంత్రి హరీష్‌రావుకు వినతి చేస్తున్న డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్

## బసవ జయంతి ఉత్సవాలకు నిధులు కేటాయించాలి

**సదాశివపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** విశ్వగురువు మహాత్మా బసవేశ్వరుడి 890వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకునేందుకు నిధులు కేటా యించాలని డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, టీవీఎల్ఎఫ్ ప్రధాన కార్యదర్శి, సిఆర్ గౌరీ శంకర్‌లు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు వినతి చేశారు. సోమవారం హైద్రాబాద్‌లోని మంత్రి నివాసంలో నాయకులు మంత్రిని కలుసుకుని వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సంరద్భంగా శివకుమార్, గౌరీ శంకర్‌లు మాట్లాడుతూ రాష్ట్ర రాజదాని హైద్రాబాద్, రాష్ట్రంలోని ఆయా జిల్లా, మండల కేంద్రాల్లో బసవ జయంతి ఉత్సవాలను ఉత్సాహం జరుపుకునేలా నిధులు కేటాయించాలని కోరారు. జయంతి ఉత్సవాలకు నిధులు మంజూరు చేసేందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు వివరించారు. వీరశైవ లింగాయత్ సమాజ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీపాది మదు శేఖర్, ప్రధాన కార్యదర్శి అనిమిశెట్టి జయప్రకాత్ తదితరులు పాల్గొన్నారు.

## మొదటి రోజు పదో తరగతి పరీక్షలు ప్రశాతం



పరీక్షలు రాసి బయటలకు వస్తున్న 10 విద్యార్థుల దృశ్యం

**పాపన్నపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లోని పరీక్షా కేంద్రాల్లో సోమవారం 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం అయినట్లు ఎంఈఓ పేర్కొన్నారు. మండలంలోని 11జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలుఓ్ల 570 మంది విద్యార్థులు విద్యను అందుకున్నారు. సోమవారం ప్రారంభం అయిన 10 పరీక్షకు పాపన్నపేట, కొడపాక పాఠశాలల విద్యార్థులు ఒకరు చొప్పున విద్యార్థులకు పరీక్షలకు గైర్హాజరు అయినట్లు వివరించారు. మండలంలోని 6 పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలకు ప్రశాంతంగా రాశారని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశామని ఎస్ఐ విజయకుమార్ పేర్కొన్నారు.

**ఝరాసంగంలో..**

**ఝరాసంగం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** 10వ తరగతి వార్షిక పరీక్షలు మొదటి రోజు సోమవారం ప్రశాంతంగా ముగిసాయి. పరీక్షలో భాగంగా మొదటి రోజైన సోమవారం ప్రథమ భాష పరీక్షను విద్యార్థులు రాశారు. మండల కేంద్రమైన ఝరాసంగంలోని పరీక్ష కేంద్రం వద్ద ఎస్ఐ రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పరీక్షలు రాసే విద్యార్థులకు ఇబ్బందులు కల్గకుండా తగు చర్యలు తీసుకున్నారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ విధించారు. కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచేలా చర్యలు తీసుకున్నారు. పరీక్షలకు రాసే విద్యార్థులకు తాగు నీరు అందుబాటులో ఉంచినట్లు విద్యాశాఖ అధికారి విఠల్ పేర్కొన్నారు.

**నాగల్‌గిద్దలో..**

**నాగల్‌గిద్ద, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాగల్‌గిద్ద గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో సోమవారం 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం అయినట్లు పరీక్ష కేంద్రం చీఫ్ సూపరిండెంట్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆయా పాఠశాలల్లో 10లో విద్యను అందుకున్న 222 మంది (తెలుగు, ఇంగ్లీష్ మీడియం) విద్యార్థులు పరీక్షలకు 222 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయినట్లు ఆయన వివరించారు.

**సదాశివపేటలో..**

**సదాశివపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** 10వ తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రశంతంగా ప్రారంభం అయినట్లు ఎంఈఓ డి అంజయ్య పేర్కొన్నారు. 10 పరీక్షల్లో భాగంగా మొదటి రోజైన సోమవారం విద్యార్థులు తెలుగు పరీక్షను రాసినట్లు వివరించారు. మండలంలోని ఆయా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 1123 మంది విద్యార్థులు 10లో విద్యను అందుకున్నారన్నారు. సెంట్ మేరీస్, భాష్యం, సెంటెన్స్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాల్లో ఒకరు చొప్పున నలుగురు విద్యార్థులు పరీక్షలకు హాజరుకాలేదని ఎంఈఓ పేర్కొన్నారు.

## చలి వేంద్రం ప్రారంభం.. విద్యార్థులకు మజ్జిగ పంపిణీ

**మనూర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనూర్‌లో వివేకానంద సేవా సమితి ఆధ్వర్యలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ఎస్ఐ లక్ష్మణ్ సోమవారం ప్రారంభించారు. సోమవారం ప్రారంభమైన 10వ తరగతి వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు చల్లటి మజ్జిగను అందచేశారు. ఈ సందర్బంగా ఎస్ఐ లక్ష్మణ్ మాట్లాడుతూ వివేకానంద సేవా సమితి బాధ్యులు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వివిఎస్ ఎస్ మనూర్ అధ్యక్షులు సిరూర్ పండరి, అధనపు అధ్యక్షులు వెంకట్, ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్, మైత్రి పండరి, శ్రీకాంత్, ఉపాధ్యక్షులు హన్మంత్, ప్రెస్, మీడియా కార్యదర్శి జుకంటి నగేష్, కార్యనిర్వాహక సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు సిద్దారెడ్డి, గంపల బాగారెడ్డి, సంతోష్, సంజు పాటిల్, మహేష్ పాల్గొన్నారు.

## నాగ్సన్‌పల్లిలో పంచాయతీ భవన నిర్మాణానికి శ్రీకారం



పంచాయతీ భవన నిర్మాణానికి శ్రీకారం చుడుతున్న సర్పంచ్ లక్ష్మి శేఖర్ దృశ్యం

**సదాశివపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** మండలంలోని నాగ్సన్‌పల్లి గ్రామంలో పంచాయితీ భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ లక్ష్మి శేఖర్ సోమవారం పూజా కార్యక్రమాలు నిర్వహించి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ కొత్త పంచాయితీ భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకున్నారని కొనియాడారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు చింత సాయినాథ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గడిల సుధీర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ రత్నాకర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, ఎంపిటిసి సభ్యులు సునీత సుధాకర్, సర్పంచ్‌లు శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, ఏఈ కృష్ణ, వార్డు సభ్యులు, నాయకులు రమేష్, బిక్షపతి, హరీష్, మల్లేశం, శివలీల, ఆండాలు, దశరథ్, గణేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**గజల్ గుప్తా ఫ్లాగ్‌షిప్ స్టార్ జీజీలవ్ ప్రారంభం**

గజల్ గుప్తా ఏడేళ్ల వారసత్వాన్ని పురస్కరించుకునిఏడో ఫ్లాగ్‌షిప్ స్టోర్ ను హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని రోడ్డు నెంబర్7లో ఏర్పాటు చేశా రు. జీజీలవ్ 7అనే పేరు పెట్టి ఈ స్టోర్ ద్వారా బ్రాండ్ ప్రతిష్టాత్మ కంగా పరిచయం చేస్తున్నారు. ఆధ్యాత్మిక సమకాలీనతలతో నిండిన గజల్‌గుప్తా తనపేరుతో ఉన్న బ్రాండ్ ఫ్లాగ్‌షిప్ స్టోర్‌ను నగరంలో బంజారా హిల్స్‌లో ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.

# నేటి నుంచి రేణుక ఎల్లమ్మ నాటక ప్రదర్శన

### 4 రోజులు న్యాల్‌కల్‌లో సందడే సందడి

### 4న అన్నదానం, బోనాల ఊరేగింపు

**న్యాల్‌కల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** సినిమాలు, సీరియళ్లకు అలవాటు పడ్డ ఈ రోజుల్లోనూ ఆ గ్రామస్థులు నాటకాల ప్రదర్శనకు సై అంటూ నడుం బిగించారు. మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో నాటకాల ప్రదర్శనకు గ్రామస్థులకు ఆసక్తి కనబరుస్తూ ఉంటారు. గ్రామంలో 4 దశాబ్దాల క్రితం, 2 దశాబ్దాల క్రితం నాటకాలను ప్రదర్శించి మండల ప్రజలచే శభాష్ అనిపించుకున్నారు. రాకెట్ యుగంలోను మేము సైతం అంటూ గ్రామానికి చెందిన 24 మంది కళాకారులు శ్రీ రేణుక ఎల్లమ్మ చరిత్రపై నాటకాన్ని గత మూడు మాసాలుగా శిక్షణ తీసుకున్నారు. రాయికోడ్ మండలంలోని మందాపూర్ గ్రామానికి చెందిన రాజుఉ నాటకాన్ని న్యాల్‌కల్ గ్రామానికి చెందిన 24మందిచే ప్రాక్టీసు చేయించి నాటకాన్ని ప్రదర్శించేందుకు ఈ నెల 4 నుంచి సమాయత్తం అయ్యారు. నాటకాన్ని నేర్పించిన వ్యక్తితో పాటు నాటకంలో హార్మోనియం తబలా మాస్టార్లుగా రాయికోడ్ మండలానికి చెందిన దౌల్లాబాద్ గ్రామానికి చెందిన అశోక్, కుస్నూర్ గ్రామానికి చెందిన పరమేష్‌లు వ్యవహరించనున్నారు. ఈ నెల 4వ తారీఖు నుంచి రోజు విడిచి రోజు 4 రోజుల పాటు గ్రామంలోని బస్టాండ్ సమీపంలో ప్రత్యేంగా ఏర్పాటు చేసిన శిబిరంలో నాటకాన్ని ప్రదర్శించనున్నారు. ఈ నెల 4న రాత్రి 9 గంటల గంటల నుంచి గణపతి ప్రవేశంతో ప్రారంభమయ్యే రేణుక ఎల్లమ్మ నాటకం ముని దంపతుల ప్రవేశం, నారధ ముని జమదగ్ని ప్రతిజ్ఞ నేరవేర్చుట, జమదగ్ని ఎల్లమ్మ ప్రవేవం, పెళ్లి జరుగుట



న్యాల్‌కల్‌లో నాటకాన్ని ప్రదర్శించేందుకు ఏర్పాటు చేస్తున్న సభాస్థలం

కథాంశాలను కళాకారులు ప్రదర్శించనున్నారు. 2 నెల 6న రెండవ నాటకంలో భాగంగా జమదగ్ని పశువుల మేపులకు వెల్లుట, కార్తికులు జమదగ్మినని చంపుట, ఎల్లమ్మ బోనం తెచ్చుట, కుమ్మరి వారి ప్రవేశం సందర్బాలను ప్రదర్శించనున్నారు. ఈ నెల 8న మూడవ నాటకంలో భాగంగా ఎల్లమకు నలుగురు కుమారులు, ఒక కుమార్తే జన్మించుట, తల్లికి తండ్రి పేరు చెప్పమని తల్లిని బాధించుట, ఎల్లమ్మకు కారాగ్రహంబున బంధించుట ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఈ నెల 10 నాటకలో చివరి భాగమైన ఎల్లమ్మ లందలోకి వెళ్లుట, శిరియాల పరిశరాములు కలిసి తండ్రిని లేపు, నాగవెల్లిని జరపించుట కార్యక్రమాలను 24 మంది కళాకారులు ప్రదర్శించనున్నారు. కళాకారులు ప్రత్యక్షంగా ప్రదర్శించే నాటకాన్ని తిలకించేందుకు ఆయా ప్రాంతాల నుంచి వచ్చే ప్రజల సౌకర్యార్థం తగు ఏర్పాట్లు చేసినట్లు నాటక ప్రదర్శన నిర్వాహకులు పేర్కొన్నారు.



దొడ్డి కొమురయ్య జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి

**జహీరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 96వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కొమురయ్య చిత్ర పటానికి ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. దొడ్డి కొమురయ్య చూపిన బాటలో ప్రతి ఒక్కరు పయనించాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దిన్, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, కురుమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది శ్రీనివాస్ ఖన్నా, న్యాల్‌కల్ మండలం సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు, మల్గి గ్రామ సర్పంచ్ మారుతి యాదవ్, ఎంపిటిసి సభ్యులు శ్రీపతి, మాజీ కౌన్సిలర్ బండి మోహన్, నాయకులు ప్రభు యాదవ్, ఇజ్రాయిల్ బాబి, సత్యం ముదిరాజ్, ప్రభు, వేణు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

**చౌటకూరులో..**



తహసీల్దార్ కార్యాలయంలో కొమురయ్య జయంతిని జరుపుకుంటున్న దృశ్యం

**చౌటకూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరులోని రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ కిష్టయ్య ఆధ్వర్యంలో సోమవారం దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కొమురయ్య చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నేలకొరిగిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జీవితాన్ని తెలంగాణ ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రవి పేర్కొన్నారరు. మండల కేంద్రమైన చౌటకూరులోని కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కురుమ సంఘం మండల అధ్యక్షులు మల్లేశం, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, ఉపాధ్యక్షులు సుధాకర్, మల్లేశం, గంగయ్య, బాలయ్య,పెంటయ్య, నగేష్, గోపాల్,మాణిక్యం, వీరేశం పాల్గొన్నారు.

**నాగల్‌గిద్దలో..**

**నాగల్‌గిద్ద, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య 96వ జయంతి వేడుకలను సోమవారం మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని కారముంగి, ఉట్‌పల్లి, ముక్టాపూర్ తదితర గ్రామాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కొమురయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

## తుర్కవడగావ్‌లో పోషణ పక్వాడ్

**కంగ్టి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** మండలంలోని తుర్కవడగావ్ గ్రామంలో సోమవారం పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి గ్రామానికి చెందిన బాలింతలు, గర్భిణీ స్త్రీలు, కిశోర బాలలు హాజరుకాగా చిరుదాన్యాలతో చేసిన వంటకాలతో కలిగే ప్రయోజనాలపై ఐసిడిఎస్ సిడిపిఓ సుజాత అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు పోషక విలువలు గల ఆహారాన్ని స్వీకరించాలన్నారు. చిరుదాన్యాలతో చేసిన వంటకాలు, ఆకు కూరగాయలు, పండ్లు నిత్యం భోజనంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఐసిడిఎస్ నారాయణఖేడ్ ఆధ్వర్యంలో జరితిన కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు సంగీత వెంకట్‌రెడ్డి, జంగి(కె) ఎంపిటిసి సభ్యులు రుక్మిణి బాయి అంబాజీరావు, సర్పంచ్ చాప్టదొడ్డి లక్ష్మి, పంచాయితీ కార్యదర్శి దేవయ్య, బిఆర్ఎస్ గ్రామ కమిటి అధ్యక్షులు ములే రాజప్ప, ఆయా అంగన్‌వాడి సెంటర్ల టీచర్లు, ఆయలు పాల్గొన్నారు.

## నేరస్తుడికి 3 నెలల జైలు శిక్ష ఖరారు

**ఝరాసంగం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** మునిపల్లి మండలం తాటిపల్లి గ్రామానికి చెందని అల్లం శ్రీనివాస్‌రెడ్డికి 3 నెలల జైలు శిక్షను విధిస్తూ జహీరాబాద్ న్యాయమూర్తి జి అనూష సోమవారం తీర్పు చెప్పినట్లు ఎస్ఐ రాజేందర్‌రెడ్డి తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం... 2017 జులై 18న మండలంలోని ప్యాలవరం గ్రామానికి చెందిన పట్లోళ్ల వీరన్నకు చెందిన వ్యవసాయ భూమిలోకి అక్రమంగా చేరుకుని పంటను నాశనం చేసి, వీరన్నను భయబ్రాంతులకు గురి చేశాడన్నారు. అప్పట్లో వీరన్న ఫిర్యాదు మేరకు ఎస్ఐ లవకుఉమార్ కేసు నమోదు చేసి న్యాయస్థానంలో చార్జ్ షీట్‌ను దాఖలు చేయగా కోర్టు పిపి వై శ్రీపాల్‌రెడ్డి కేసును వాదించగా సాక్షాదారాలను పరిశీలించిన న్యాయమూర్తి అనూష నేరస్థుడికి 3నెలల జైలు శిక్షను విధిస్తూ తీర్పు చెప్పినట్లు ఎస్ఐ వివరించారు.

## నీట మునిగి యువకుడి మృతి

**పాపన్నపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** ప్రమాదావశాస్తు నీట మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని ఏడుపాయల క్షేత్రం సమీపం లోని మంజీరా నదిలో చోటు చేసుకుంది. ఎస్ఐ విజయ్‌కుమార్ కథనం ప్రకారం... సికింద్రాబాద్ పట్టణానికి చెందిన సకినాల విఘ్నేష్ (33) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తుంటడన్నారు. ఆదివారం స్నేహితులతో కలసి ఏడుపాయల వనదుర్గా భవాని మాతను దర్శిం చుకునేందుకు మధ్యాహ్నం చేరుకుని రెండవ వంతెన సమీపంలో పాదప్ర క్షాళన చేసుకునేందుకు మంజీరా నది వద్దకు వెల్లి ప్రమాదావశాస్తు నీట మునిగి పోయాడన్నారు. గత ఈతగాళ్ల సహాయంతో ఆదివారం రాత్రికి నీటిలో నుంచి మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసు పత్రికి తరలించామని, మృతుని సోదరుడు సందీప్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

**కీర్తిలాల్స్ ఫరెవర్‌మార్క్ అడిగై కలెక్షన్**

దక్షిణ భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన ఆభరణాల బ్రాండ్‌కీర్తిలాల్స్ డీబీర్స్ ఫరెవర్మార్క్ వజ్రాలతో రూపొందించిన అడిగైకలెక్షన్ను అందిస్తోందని కీర్తి లాల్ బిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్ సూరజ్‌శాంతకుమార్ తెలిపారు. ఈ సేకరణ దక్షిణ భారతీయ సంప్రదాయానికి గుర్తుగా ఉందన్నారు.



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## దేశానికి ఆదర్శం తెలంగాణ సంక్షేమ పథకాలు

**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**

**పటాన్‌చెరు, ఏప్రిల్3 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం పటాన్‌చెరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 43 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాల ద్వారా మంజూరైన 43 లక్షల రూపాయల విలువైన చెక్కులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద తల్లిదండ్రులకు ఆడపిల్లల పెళ్లి భారం కాకూడదన్న సమున్నత లక్ష్యంతో కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. అవినీతికి తావు లేకుండా పూర్తి పారదర్శకతతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కు మార్, కార్పోరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్‌గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, తహశీల్దార్ పరమేశం, ఎంపీడీవో బన్సీలాల్, సీనియర్ నాయకులు దశరథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**డ్రైవింగ్ లెసెన్స్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**పటాన్‌చెరు, ఏప్రిల్3 ప్రభాతవార్త:** జిన్నారం మండల పరిధిలోని జంగంపేట గ్రామానికి చెందని పలువురు యువకులకు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సొంత నిధులతో డ్రైవింగ్ లైసెన్స్‌లు పంపిణీ చేశారు. సోమారం జంగంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వీటిని అందజేశారు. ప్రతి ఒక్కరూ విధిగా లైసెన్స్ కలిగి వాహనం నడపాలని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి కోరారు.

## తహసీల్ ముందు టిజెఎస్ ధర్నా



తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్న నిర్వహిస్తున్న టిఎస్ జనసమితి ఇంచార్జి ఆశప్ప

**న్యాల్‌కల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని రెవిన్యూ కార్యాలయం ముందు రైతులతో కలిసి తెలంగాణ జన సమితి పార్టీ జహీరాబాద్ ఇంచార్జి మొగుడంపల్లి ఆశప్ప ధర్నా నిర్వహంచారు. ఈ సందర్భంగా ఆశప్ప మాట్లాడుతూ రైతుల భూములు గల 4 సంవత్సరాలుగా రిజిస్ట్రేషన్‌లు ఆపేయడంతో రైతలు పడరాని పాట్లు పడాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. బ్యాంకుల్లో రుణాలను సైతం అందుకోలేకపోతున్నారని, పంట పెట్టుబడుల కోసం ప్రయివేటుగా రునాలు అందుకోవాల్సిన దుస్థితి దాపురించిందని విచారం వ్యక్తం చేశారు. రెవిన్యూ అధికారికి పలు విషయాలపై నిలదీశామన్నారు. తక్షణమే భూముల రిజిస్ట్రేషన్‌ను ప్రారంభించాలని ఆశప్ప డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండలంలోని మామిడ్గి, గణేశ్‌పూర్, రేజింతల్, న్యామతాబాద్, రుక్మాపూర్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## కుంభమేళ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ పరిశీలన

**న్యాల్‌కల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** మండలంలోని రాఘవాపూర్ గ్రామ శివారులోని పంచవటి క్షేత్రంలో ఈ నెల 24వ తారీఖు నుంచి ప్రారంభం కానున్న కుంభమేళా కార్యక్రమ నిర్వాహణపై సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ శరత్ పర్యవేక్షించారు. ఆలయానికి చేరుకున్న జిల్లా కలెక్టర్‌ను సకల మత స్థాపికులు సద్గురు కాశీనాథ్ బాబ సాధరంగా ఆహ్వానం పలుకగా జిల్లా కలెక్టర్ ఆలయాల్లో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నెల 24వ తారీఖు నుంచి మే 5 తేదీ వరకు కుంభ మేళ కార్యక్రమాలు కొనసాగుతాయని, అందుకు ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆలయానికి వచ్చే భక్తులకు 12 రకాల సౌక ర్యాలు ఏర్పాటు చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. జహీరాబాద్, నారాయణఖేడ్ ఎమ్మెల్యేలు కొనింటి మాణిక్‌రావు, మహారెడ్డి భూపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ యం రమణకుమార్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, బిఆర్ఎస్ నాయకులు నర్సింహారెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎంకేపల్లిలో పోలీసుల కార్డెన్ సెర్చ్

**పాపన్నపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** మండలంలోని ఎంకేపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ( కార్డెన్ సెర్చ్) నిర్వహించారు. గ్రామంలోని ప్రజల సమస్యలను పోలీసులు ఆడిగితెలుసుకున్నారు. ఇండ్లలోని అనుమానాస్పద వాహనాలను తనిఖీ చేసి పత్రాలను పరిశీలించారు. వాహనాల ప్రతాలు లేని వాహనాలను పోలీసులు స్వాదీనం చేసుకుని పోలీసు ఠాణాకు తరలించారు. గ్రామంలోకి కొత్త వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో మెదక్ రూరల్ సిఐ విజ, పాపన్నపేట ఎస్ఐ విజయ్‌కుమార్, హవేలి ఘనపూర్, కొల్చారం, మెదక్ రూరల్ ఎస్ఐలు శేఖర్, శ్రీనివాస్‌గౌడ్, మోహన్‌రెడ్డిలతో పాటు 40 మంది పోలీసులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో దొడ్డి కొమురయ్య జయంతి ఉత్సవాలు

**సంగారెడ్డి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:**

దొడ్డి కొమురయ్య జయంతి కార్యక్రమంలో భాగంగా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ పట్టణంలో మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నస్తీపూర్ గ్రామ సర్పంచ్ ఎల్లయ్య కురుమ సోదరులు బక్క రవిగౌడ్, చర్ల శ్రీశైలం, చంద్రయ్య, సంచు శ్రీశైలం, మల్లేష్, శ్రీశైలం, రాములు శ్రీనివాస్, హరిబాబు, జనార్ధన్, మహేష్ తదితర కురుమ సోదరులు పాల్గొన్నారు. తదనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పేద ప్రజల పక్షాన పోరాటం చేసిన ధీరశాలి దొడ్డి కొమురయ్య యొక్క స్ఫూర్తితో కురుమజాతి చైతన్యం కావాలని, తెలంగాణ ప్రభుత్వం దొడ్డి కొమురయ్య జయంతి వర్ధంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం సంతోషదాయకమన్నారు. విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ప్రతిష్టించాలని పేర్కొన్నారు.



జహీరాబాద్‌కు రానున్న అత్యాధునిక డీలక్స్ బస్సుల దృశ్యం

## జహీరాబాద్ ప్రయాణికులకు ఆర్టీసి శుభవార్త

**జహీరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** జహీరాబాద్ ప్రాంత ప్రయాణీకులకు జహీరాబాద్ ఆర్టీసి డిపో అధికారులు శుభ వార్తకు ప్రకటించారు. ప్రయాణీకుల సౌకర్యార్థం అత్యాధునిక కొత్త డీలక్స్ బస్సులను వారం రోజుల్లో అందుబాటులోకి తేనుందని ఉమ్మడి మెదక్ జిల్లా రీజినల్ మేనేజర్ సుదర్శన్ తెలిపారు. సోమవారం జహీరాబాద్ డిఓను సందర్శించిన సందర్బంగా సుదర్శన్ మాట్లాడుతూ పుష్ బ్యాక్ సీట్ల సౌకర్యంతో కలిగిన బస్సులను ప్రయాణీకులకు అందుబాటులోకి రానున్నాయన్నారు. ప్రయాణీకుల సౌకర్యమే లక్ష్యంగా తెలంగాణ ఆర్‌టిసి పనిచేస్తోందని గుర్తు చేశారు. డిపో మేనేజర్ రజిని కృష్ణ, అసిస్టెంట్ మేనేజర్ శివరామ్, మెకానికల్ సూపర్‌వైజర్ అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ పేదల ఆరోగ్యానికి భరోసా

**-ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి**

**కంగ్టి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** అనారోగ్యానికి గురైన పేదలకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులతో ఆరోగ్యానికి భరోసా కల్పుతోందని శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని తడ్కల్ గ్రామానికి చెందిన సిహెచ్ సుశీల అనారోగ్యానికి గురయిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 18 వేల రూపాయలు మంజూరు అయ్యేలా చొరవ తీసుకున్నారు. సోమవారం కుటుంబ సభ్యులకు చెక్కును అందించిన సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అన్ని రకాలుగా సహకారం అందిస్తోందని గుర్తు చేశారు. తడ్కల్ సర్పంచ్ గడ్డం మనోహర్, మాజీ సర్పంచ్ నారాయణ పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేసిన కౌన్సిలర్



సిఎంఆర్‌ఎఫ్ చెక్కును అందచేస్తున్న కౌన్సిలర్ ఆకుల శివకుమార్

**సదాశివపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన కోట సంగమణి అనారోగ్యానికి గురికావడంతో కార్పోరేట్ ఆస్పత్రిలో మెరుగైన చికిత్స అందుకునేందుకు 20వ వార్డు కౌన్సిలర్ ఆకుల శివ కుమార్ సిఎంఆర్‌ఎఫ్ చెక్కును అందచేశారు. ఈ సందర్బంగా కౌన్సిలర్ శివకుమార్ మాట్లాడుతూ సంగమణి చికిత్స కోసం 27వేల 5 వందల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కును అందచేసినట్లు పేర్కొన్నారు. వార్డు బిఆర్ఎస్ కార్యకర్తలు మారేపల్లి చిన్న శివకుమార్, ముంగి మల్లేశం, పరమేష్, రుద్రప్ప పాల్గొన్నారు.

## 6న ఆర్థిక మంత్రి హరీష్‌రావు జహీరాబాద్ రాక

**జహీరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** ఈ నెల 6వ తారీఖున రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు జహీరాబాద్ నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. 6న 12 గంటలకు జహీరాబాద్ చేరుకుని 12.45 నిమిషాలకు మొగుడంపల్లి మండలం ధనసిరిలో జరిగే బిఆర్ఎసన పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొంటారన్నారు. ఆత్మీయ కార్యక్రమం అనంతరం భోజనం చేస్తారన్నారు. 3.30 గంటలకు ధనసిరిలో నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్‌ను మంత్రి ప్రారంభిస్తారన్నారు. 4.30 గంటలకు ఝరాసంగం మండలంలోని ఎల్గోయి గ్రామానికి చేరుకుని నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను మంత్రి ప్రారంభిస్తారన్నారు. జహీరాబాద్‌లో సాయంత్రం 6 గంటలకు రంజాన్ ఇఫ్తార్ విందులో పాల్గొంటారన్నారు.

**శరత్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జగ్గారెడ్డి**



శరత్ చంద్ర కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**సదాశివపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో కాంగ్రెస్ నాయకులు శరత్ చంద్ర సోదరి, బావలు తిరిగిరాని లోకాలకు చేరిపోయారు. విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్‌రెడ్డి (జగ్గారెడ్డి) శరత్ చంద్ర కుటుంబానికి చేరుకుని శరత్‌చంద్రను పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరుపై శరత్ చంద్రను అడగితెలుసుకున్నారు.

## విశ్వకర్మ మనుమయ సంఘం మండల అధ్యక్షునిగా లక్ష్మినరసింహచారి



నియామకపత్రం అందిస్తున్న దృశ్యం

**గజ్వేల్, ఏప్రిల్ 3 (ప్రభాతవార్త):**

విశ్వకర్మ మనుమయ సంఘం గజ్వేల్ మండల అధ్యక్షునిగా ప్రజ్ఞాపూర్‌కు చెందిన అరునోజి లక్ష్మినరసింహచారిని నియమిస్తూ సోమవారం రాష్ట్ర విశ్వకర్మ మనుమయ సంఘం అధ్యక్షుడు సుంకోజు కృష్ణమాచారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాళ్ళబండి విష్ణుచారి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరుణోజు అరవిందచారిలు హైద్రాబాద్‌లోని విశ్వకర్మ మనుమయ సంఘం కార్యాలయంలో నియామకపత్రం అందించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ మనుమయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శిలు మాట్లాడుతూ విశ్వకర్మ మనుమయ సంఘం అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. విశ్వకర్మ మనుమయులు అంతా ఐక్యమత్యంగా ఉండాలన్నారు. నూతనంగా ఎన్నికైన విశ్వకర్మ మనుమయ సంఘం మండల అధ్యక్షుడు అరుణోజి లక్ష్మినరసింహచారిని శాలువాతో సన్మానించారు. విశ్వకర్మ మనుమయ సంఘం రాష్ట్ర నాయకులతో పాటు ప్రజ్ఞాపూర్ సంఘం నాయకులు బ్రహ్మాచారి, నారాయణచారి, చంద్రమౌళిచారి, యాదగిరిచారి పాల్గొన్నారు.

**100 శాతం ప్లేస్‌మెంట్లు ఇచ్చిన ఐఆర్ఎంఎ**

ఇనిస్టిట్యూట్ ఆఫ్‌రూరల్ మేనేజ్‌మెంట్ ఆనంద్ తన పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (రూరల్ మేనేజ్‌మెంట్)-పీజీడిఎం (ఆర్ఎం)ప్రోగ్రామ్ 42వ అవుట్‌గోయింగ్ బ్యాచ్‌కోసం క్యాంపస్‌ప్లేస్ మెంట్ ప్ర క్రియను ఇటీవల పూర్తి చేసింది. 2021-23 బ్యాచ్ 100 శాతం ప్లేస్‌మెంట్‌లను నమోదు చేసినట్లు ప్రకటించింది.